విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శుక్రవారం 7 మార్చి 2025 పేజీలు : 4 వేల : 2.00

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది




**మన వార్త** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో మంది నిరుద్యోగులు ప్రాణ త్యాగం చేశారని, కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగుల ఆకాంక్షలు నేరవేరలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.అధికారంలో ఉన్న పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం పోటీ పరీక్షలు నిర్వహించలేదని విమర్శించారు. మేం అధికారంలోకి రాగానే ఈ అంశంపై దృష్టి పెట్టామని ఇందులో భాగంగానే 50 వేల మందికి వాళ్ల కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తోన్న ఉద్యోగాలకు తామే నోటిఫికేషన్లు ఇచ్చామని బీఆర్ఎస్ అంటోంది.మరీ పరీక్షలు ఎందుకు నిర్వహించలేదు. నియామక పత్రాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.ఇప్పటి వరకు మేం ఇచ్చిన ఉద్యోగాల సంఖ్య 59 వేలు స్వాతంత్ర్యం వచ్చాక ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలు ఎవరూ ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తోన్న ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని.. కోర్టుల్లో కేసులు వేస్తున్నాయని ఫైర్ అయ్యారు. వాళ్లు చేయలేని పని మేం చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందని.. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు బీఆర్ఎస్?ను ఓడించారని అన్నారు.

## ఉగాది నుంచి ఆడబిడ్డలకు సన్నబియ్యం మంత్రి పొంగులేటి



**మన వార్త** ఉగాది నుంచి ఆడబిడ్డలకు ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పెనుబల్లి మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి రామచంద్రపురంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం 15 నెలలు పూర్తి చేసుకుందని తెలిపారు. ఈ వ్యవధిలో మహిళలకు ఉచిత బస్సు హామీ నెరవేర్చామని ఇందుకు గాను ఇప్పటి వరకు 5,450 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని పేర్కొన్నారు. రూ. 20,676కోట్ల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఏడాదిలోనే 56 వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు.రూ. 500కే గ్యాస్ అందించిన ఘనత తమదేనన్నారు. తాజాగా మూడు రోజుల క్రితం రాజీవ్ యువ వికాస్ అనే పేరుతో నూతన పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా ఒక్కో నియోజక వర్గంలో సుమారు 4000 మందికి పైగా ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు ఉపాధి అవకాశం దొరుకుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 25 లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ. 7 లక్షల కోట్లకు పైగా అప్పులకు ప్రతి నెల రూ. 6500 కోట్ల రూపాయలను చెల్లిస్తున్నామని తెలిపారు. ఆ కారణంగానే కొన్ని హామీలను అమలు చేయడంలో జాప్యం జరుగుతుందని తెలిపారు. తల తాకట్టు పెట్టైనా ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రాబోయే నాలుగేళ్లలో ఇరవై లక్షల ఇళ్లు పేదలకు ఇవ్వడం లక్ష్యమని తెలిపారు.తొలి విడతలో ఈ ఏడాది నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుబంధు ఇచ్చామని, సన్న వడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్ కూడా ఇచ్చామని తెలిపారు. ఇన్ని చేస్తున్నా ప్రతిపక్షాలు ఓర్వలేక తమ పై విమర్శలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రామచంద్రపురంలో కొంతమంది రైతులు ఏళ్లుగా ప్రభుత్వ అటవీ భూమిని సాగుచేసుకుంటున్నారని వాటికి ప్రభుత్వం తరుపున చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టేకులపల్లి గ్రామంలో అవిరామ్ సర్వీస్ స్టేషన్ ను ప్రారంభించారు. స్థానికంగా ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర

# చేస్తా కేటీఆర్



**మన వార్త** భారాసను అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర చేయనున్నట్టు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు.సూర్యాపేటలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాదయాత్రపై కసరత్తు జరుగుతోందని, తాను సిద్ధమవుతున్నానని తెలిపారు. అధినేత అనుమతితో వచ్చే ఏడాది నుంచి చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు.ప్రస్తుతం జిల్లాల పర్యటనలు ప్రారంభించానన్న కేటీఆర్.. డిసెంబరు వరకు పార్టీ బలోపేతం చేసే కార్యక్రమాల్లో నిమగ్నం అవుతామని చెప్పారు. భారాస రజతోత్సవాలతో పాటు శిక్షణా తరగతులు, సభ్యత్వ నమోదు, కమిటీల ఏర్పాటు సంస్థాగత కార్యక్రమాలపై దృష్టి పెట్టినట్లు వివరించారు. పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు అద్భుత స్పందన వస్తోందని, సూర్యాపేట కార్యక్రమానికి బహిరంగసభ తరహాలో జనం తరలివచ్చారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో భారాస అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ తెలిపారు.

## డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చుకుందాం

# కలెక్టర్ పమేలా సత్పతి





**మన వార్త** డ్రగ్స్ రహిత జిల్లాగా కరీంనగర్ ను మార్చుకుందామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా పోలీస్, ఎక్సైజ్,తదితర శాఖల అధికారులతో నిర్వహించిన మీటింగ్లో కలెక్టర్ పమేలాసత్పతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత డ్రగ్స్ బారిన పడకుండా, మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ.. పోలీసు శాఖ తరపున అధికారులందరి సమన్వయంతో ఇప్పటికే జిల్లాలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఎస్పీ మాధవి, డీడబ్ల్యుఓ సబిత, డీఈఓ జనార్ధన్, డీఎంహెచ్ ఒ డా.వెంకటరమణ పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## యూకే పార్లమెంట్‌లో చిరంజీవికి

# ఘన సత్కారం



**మన వార్త** ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్- యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు.నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి.గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)- 'అవుట్ స్టాండింగ్ అఛీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు.

## కోర్టులో చలివేంద్రాన్ని ప్రారంభించిన జడ్జి....



**వేములవాడ మార్చి 20 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ కోర్టులో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్టుకు వచ్చే కక్షి దారుల దాహార్తించడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన న్యాయవాదుల సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్ , ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, విద్యాసాగర్ రావు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, గోగికారి శ్రీనివాస్, పెంట రాజు, నక్క దివాకర్, బీమా మహేష్, గొంటి శంకర్, మాదాసు దేవయ్య, రేగుల రాజ్ కుమార్, బొడ్డు గంగరాజు, బొజ్జ మహేందర్, మహేష్, నాగేంద్రబాబు, మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ సుజాత తదితరులున్నారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-చెప్యాల వెంకట్ రెడ్డి...**



**గజ్వేల్ మార్చు 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

మల్లన్న సాగర్ ముంపు గ్రామాలు ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి అన్నారు గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో బిజెపి సీనియర్ నాయకుడు సిద్దిపేట జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడు చెప్యాల వెంకటరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మల్లన్న సాగర్ జలాశయం ఏర్పాటు కోసం ఖాళీ చేయించిన ముంపు గ్రామాల వాసులు ఆర్ అండ్ ఆర్ కాలనీలో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, ఎన్నో హామీలు ఇచ్చి గజ్వేల్ సమీపంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏర్పాటు చేసి వారికి ఉపాధి లేకుండా అన్యాయం చేశారని, 18 సంవత్సరాలు నిండిన కొంతమంది యువకులకు 65 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఇంకా పూర్తిగా ప్యాకేజీలు రాలేదని, ఆవేదన వ్యక్తం చేశారు, గతంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులకు అండగా నిలుస్తామన్న కాంగ్రెస్ నాయకులు.ఇప్పుడు అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నదని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం మల్లన్న సాగర్ ముంపు గ్రామాలు ఆర్ అండ్ ఆర్ కాలనీలో నెలకొన్న సమస్యలు వెంటనే పూర్తి చేయాలని, ప్యాకేజీలు రానివారికి వెంటనే అందజేయాలని, ఉపాధి అవకాశాలను కల్పించాలని, కోరారు.

## కరుడుగట్టిన నేరస్థున్ని పట్టుకున్న కల్వకుర్తి పోలీసులు



**మార్చ్ 20 మన వార్తా ప్రతినిధి**

**-16 తులాల బంగారం 84 తులాల వెండి ఒక బైక్ స్వాదినం..**

**-కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు...**

కల్వకుర్తి పట్టణంలోనీ వాసవి నగర్. సుభాష్ నగర్ ఏరియాలోదొంగతనాలుజరిగాయి.అలాగే ఊరుకొండ మండలంలోని ముచ్చల పల్లి గ్రామంలో దొంగతనాలు జరిగాయి. ఇందుకుగాను నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కల్వకుర్తి పట్టణంలో స్పెషల్ డ్రైవ్ వెహికల్ చెకింగ్ చేయడం జరిగింది.మంగళవారం రోజు కల్వకుర్తి పట్టణంలోని నాగర్ కర్నూల్ ఎక్స్ రోడ్ లో కల్వకుర్తి సీఐ నాగార్జున ఎస్సైలు మాధవరెడ్డి.కృష్ణదేవ. క్రైమ్ కానిస్టేబుల్ నజీర్. చిరంజీవి. వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఎఫ్.జెడ్. బైక్ పై ఒకవ్యక్తిపోలీసువారినిచూసిపారిపోవడానికిప్రయత్నించగా చాకచక్యంతో పోలీసులు అట్టి వ్యక్తిని పట్టుకోవడం జరిగింది. అతనిని విచారించగా తన పేరు భాషమోని సైదులు అని చేసిన నేరాలను ఒప్పుకోవడం జరిగింది.ఈ విషయంపై కల్వకుర్తి డి.ఎస్.పి వెంకటేశ్వర్లు మీడియా మిత్రుల ముందు మాట్లాడుతూ భాష మౌని సైదులు పై సుమారు 50 నుండి 60 వరకు కేసులు ఉన్నాయని ఇతను ఎఫ్.జెడ్. బైక్ పై తిరుగుతూ కల్వకుర్తిలో వాసవి నగర్. సుభాష్ నగర్ కాలనీలలో పలు దొంగతనాలు చేశాడని ఊరుకొండ మండలం ముచ్చలపల్లి గ్రామంలో దొంగతనం చేశాడని అతని వద్దనుండి 16 తులాల బంగారం 84 తులాల వెండిని అలాగే ఒక ఎఫ్ జెడ్ బైక్ ను స్వాధీన పరుచుకున్నామని నిందితుడిని బుధవారం సాయంత్రం రిమాండ్ కు పంపించడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చాకచత్యం ఊహించిన కల్వకుర్తి సీఐ నాగార్జున.ఎస్ఐ మాధవరెడ్డి. ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ. క్రైమ్ కానిస్టేబుల్ నజీర్. చిరంజీవి లను జిల్లా ఎస్పీ నుండి రివార్డులు ఇప్పియడం జరుగుతుందని అన్నారు.

## మాటకు కట్టుబడి ఉండడం కాంగ్రెస్ పార్టీ నైజం




**-నరేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు..**

**జహీరాబాద్, మార్చి 20 (మన వార్తా):**

ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం కాంగ్రెస్ పార్టీకి ఉన్న నైజం అని యువజన కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ అన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదాన్ని స్వాగతిస్తూ నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో నరేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర శాసన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బీసీ లకు 42 శాతం బిల్లుతో పాటు, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రిజర్వేషన్ అమలుతో బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం అవుతారన్నారు. బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ కావడంతో ఎన్నో సంవత్సరాల ఆశావహుల కళ నెరవేరిందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రిజర్వేషన్ కమిటీ సభ్యులు ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించి, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ విభాగం నాయకులు రఘు, విష్ణు, జీవన్, భాస్కర్, ఫయాజ్, సంగమేశ్వర్, అరుణ్, ప్రేమ్, సంతు, ప్రశాంత్, సోహెల్, అతిక్ అహ్మద్, లింబాజీ తదితరులు పాల్గొన్నారు.


## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ...



**ఇల్లంతకుంట మార్చి 20 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం సోమారంపేట గ్రామంలో శాలివాహన సంఘం మండల ఉపాధ్యక్షుడు మూడపల్లి వంశీ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్స్ మరియు పెన్నులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.పదిలో సాధించిన మార్కులు ఉన్నత విద్యకు ఎంతో దోహదపడుతాయన్నారు.ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలని తెలిపారు.

## ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసిన బిజెపి నాయకుడు బారు అరవింద్



**గజ్వేల్ మార్చు 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదినం సందర్భంగా వారి నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసిన సిద్దిపేట జిల్లా గజ్వేల్ బిజెపి నాయకుడు బారు అరవింద్ ఈ సందర్భంగా బారు అరవింద్ మాట్లాడుతూ ప్రజా నాయకుడు మా అందరి ఆత్మీయుడు ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆనంద్ సాయి గౌడ్, సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆలేటి సుమతి, గజ్వేల్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షురాలు మంతూరి మమత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేసిన బిజెపి నాయకులు



**గజ్వేల్ మార్చు 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలం చిన్న కిస్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పెన్స్ అందజేశారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదినం సందర్భంగా కుకునూరు పల్లి మండల బిజెపి అధ్యక్షుడు సంపత్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్స్ అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, బిజెపి నాయకులు రమేష్ ఆనంద్ గణేష్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## విద్యారంగ బడ్జెట్‌పై బహుజన టీచర్స్ ఫెడరేషన్ అసంతృప్తి



**-బీటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్..**

**ఇల్లంతకుంట మార్చి 20 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులపై బహుజన టీచర్స్ ఫెడరేషన్ అసంతృప్తి వ్యక్తం చేసింది. గత సంవత్సరం బడ్జెట్ కంటే విద్యాశాఖకు రూ.1816 కోట్లు పెరిగినా...మొత్తం బడ్జెట్‌లో కేవలం 7.57 శాతం మాత్రమేనని, అవి ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ఏమాత్రం సరిపోవని బీటీఎఫ్ అభిప్రాయపడింది. ఈ కేటాయింపులు తీవ్ర నిరాశకు గురిచేశాయని ఆ సంఘం రాష్ట్ర కమిటీ తెలిపింది. విద్యా కమిషన్‌ను నియమించి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తాం అంటున్న పరిస్థితుల్లో అరకొర నిధులతో ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించింది. 'ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రపంచస్థాయి విద్యా ప్రమాణాలకు సమానంగా అభివృద్ధి చేస్తామని చెబుతూ మరో వైపు తక్కువ నిధులు కేటాయిస్తే లక్ష్యం ఎలా నెరవేరుతుంది' అని కొమ్ము రమేష్ రాష్ట్ర అధ్యక్షుడు, మందుల సైదులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో ప్రశ్నించారు. 'విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామన్న కాంగ్రెస్ ఎన్నికల హామీ బుట్టదాఖలయ్యిందని 'ఇప్పటికే ప్రభుత్వ విద్యపై నమ్మకాన్ని కోల్పోయి 65 శాతం తల్లిదండ్రులు ఆర్థిక భారం అయినా ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లల్ని చదివిస్తున్నారు. తాజా బడ్జెట్‌ను చూస్తే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఇవ్వాలనే ఆలోచన ఉన్నట్లు కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తంచేశారు. 'కేవలం రూ.500 కోట్లతో వర్సిటీలను ఎలా అభివృద్ధి చేస్తారు.. ఒకరకంగా వాటిని విస్మరించడమే' అని బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్ పేర్కొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తులు ప్రారంభం...

**-మానకొండూర్ నియోజకవర్గ మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్...**



**ఇల్లంతకుంట మార్చి 20 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు యువకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకంతో యువతి,యువకులకు బాసట అవుతుందని మానకొండూర్ నియోజకవర్గ మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ గురువారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ యువతి,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తుంది,4లక్షల వరకు ఆర్థిక సహాయం ఆయా కార్పొరేషన్ల ద్వారా అమలు జరుగుతుంది అని ఇట్టి అవకాశం ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది కాబట్టి ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకోవాలని తెలియజేశారు.బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా స్వయం ఉపాధి ద్వారా యువతి,యువకులు తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకునేందుకు యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది కాబట్టి జిల్లాలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఈ పథకం అమలు జరుగుతుంది అని అన్నారు.మార్చి 17న రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది ఆర్థిక సాయం కోసం బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ యువతీ,యువకులు చేసుకున్న దరఖాస్తులను ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న లబ్ధిదారుల జాబితాను ప్రకటించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ సందర్భంగా ఇల్లంతకుంట మండలంలోని యువతి యువకులు,ఉద్యోగ ఉపాధి ఆర్థికంగా వారిని ప్రోత్సహించే విధంగా అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి,మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తాసిల్దార్ మారుతి రెడ్డి ని కలిసిన గంభీరావుపేట కాంగ్రెస్ శ్రేణులు



**గంభీరావుపేట మార్చి 20 మన వార్త ప్రతినిధి**

మండల రెవెన్యూ అధికారిగా నూతనంగా బాధ్యతలు ఈరోజు చేపట్టిన మారుతి రెడ్డి ని ఈరోజు గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్ఛం మరియు శాలువాతో సన్మానించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, బంగ్లా రాజు గౌడ్, పార్టీ సోషల్ మీడియా శంకర్, సీనియర్ నాయకులు ,జంగం రాజులు, మండల యువ నాయకుడు ,దేశెట్టి రాజశేఖర్, మరియు లక్కం నాంపల్లి, పాల్గొన్నారు.

## తాటిచెట్టు పైనుండి పడి వ్యక్తికి గాయాలు...




**శంకరపట్నం:మార్చి 20(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

తాడిచెట్టు పైనుండి పడి వ్యక్తికి గాయాలైన ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. వీణవంక మండలం ఎల్బాక గ్రామానికి చెందిన నల్లగోని కనకయ్య (57) రోజువారీ కల్లు గీసే క్రమంలో గురువారం సాయంత్రం కూడా తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో తాటి చెట్టు నుండి కిందకు దిగుతుండగా మార్గమధ్యలో మోకుజారడంతో ఒక్కసారిగా కనుకయ్య కింద పడడంతో కనుకయ్య ఎడమ కాలుకు మరియు ఎడమ కన్నుకు కుడి భుజానికి బలంగా దెబ్బ తగిలింది.అది చూసిన స్థానికులు 108 కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, పైలెట్ కాజా కలీల్ ఉల్లా సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## మహిళా రైతులకు రాయితీపై పనిముట్లు



**-మండల వ్యవసాయ అధికారి: వెంకటేష్...**

**శంకరపట్నం:మార్చి20(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకము సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మైకనైజేషన్ పథకం కింద రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు యంత్రాలు అందించుటకు మహిళా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఏవో వెంకటేష్ తెలిపారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో 50 శాతంపై సబ్సిడీ ఇచ్చేందుకు ప్రభుత్వము మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల రైతులు బ్యాటరీ స్ప్రేయర్స్,పవర్ స్ప్రేయర్స్,రోటవేటర్, కల్టీవేటర్స్,ప్లవ్,కేజ్ వీల్స్, పనిముట్లు రాయితీపై ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఆసక్తి మరియు అర్హత గల రైతులు వెంటనే దరఖాస్తు పత్రంతో ఒక ఫోటో,కొత్త పట్టదార్ పాస్ పుస్తకం,ఆధార్ జిరాక్స్, మరియు టాక్టర్ తో పనిచేసే యంత్రాలకు అయితే ట్రాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్ పత్రాలు ఈనెల 22 లోపు మండల వ్యవసాయ కార్యాలయంలో గాని,వ్యవసాయ విస్తరణాధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## కారు ప్రమాదంలో ఒకరు మృతి నలుగురికి గాయాలు




**జహీరాబాద్, మార్చి 20 (మన వార్తా)**: కారు డివైడర్ ను ఢీకొన్న దుర్ఘటనలో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ పట్టణ వాసులు రంజాన్ పండుగ షాపింగ్ కొరకు ముంబాయి కి వెళ్లి తిరిగి వస్తున్న తరుణంలో టీఎస్ 08 హెచ్ఎఫ్ 8183 నంబరు గల ఎర్టిగా కారు జహీరాబాద్ ఆర్టీవో పాత చెక్ పోస్ట్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి పై డివైడర్ ను ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న వారు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా, చికిత్స పొందుతూ కారు నడిపిన ఖాజా ఫరీదుద్దీన్ మృతి చెందారు. మిగిలిన నలుగురు అలీముద్దీన్, నసీర్, ముదాసిర్, రజొద్దీన్ లను మెరుగైన వైద్య పరీక్షల నిమిత్తం హైదరాబాద్ తరలించినట్లు పేర్కొన్నారు. మృతుడి బావ అబ్దుల్ వహీద్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ఫీడర్ కాలువల ధ్వంసంపై నీటిపారుదల శాఖ ఈఈ కి ఫిర్యాదు...



**-రియాల్టర్లపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి..**

**-మోరె గణేష్ యువజనసమితి రాష్ట్రకార్యదర్శి ..**

**శంకరపట్నం:మార్చి20(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామ శివారులో సర్వేనెంబర్ 746 ను ఆనుకొని 3ఎల్ ఉప కాల్వకు సంబంధించి సర్వేనెంబర్ 753,754,755,756 మరియు ఇతర సర్వే నెంబర్లు గల దళితుల ప్రభుత్వ సీలింగ్ భూములకు సాగునీరు అందే అటువంటి ఫీడర్ కెనాల్ కాలువలను కొందరు రియాల్టర్లు తమ స్వార్థం కోసం ధ్వంసం చేశారని అంతేకాకుండా సర్వేనెంబర్ 746 ను ఆనుకొని జాతీయ రహదారి ఆనుకొని ఉన్నటువంటి కాలువను అక్రమంగా పూర్తిగా పూడ్చి వేశారని నీటిపారుదల శాఖ ఈఈ కి యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి మోరే గణేష్ వినతి పత్రం అందజేశారు.దాదాపు 45 సంవత్సరాలుగా నిరుపేద ఎస్సీ బీసీ దళితులు వందలాదిమంది ప్రభుత్వం ద్వారా వచ్చినటువంటి సీలింగ్ భూములను ఫీడర్ కాలువల ద్వారా వచ్చు సాగునీటితో పంటలు వేసుకుని జీవనోపాధి పొందేవారని అలాంటి రైతులకు నేడు సాగు నీరందక భూములు పడావు పడి నిరుపేద రైతులు నాన కష్టాలు పడుతున్నారని తక్షణమే ఇట్టి విషయంపై భౌతికంగా తనిఖీ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకొని అట్టి కాల్వలను పునరుద్ధరణ జరిపి నిరుపేద రైతులకు న్యాయం చేయాలని పత్రం ద్వారా తెలియపరిచినారు.లేనిపక్షంలో దశలవారీగా వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తామని అయినా అధికారులు స్పందించినట్లయితే ఏప్రిల్ మొదటి వారంలో సంబంధిత ఫీడర్ కాల్వల మీద సీలింగ్ భూములలో నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.

## విద్యాసంస్థలలో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించాలి



**-సీఐ కృష్ణమూర్తి..**

**ఇల్లంతకుంట మార్చి మన 20 (వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వేదశ్రీ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు మత్తు పానీయాల వల్ల దుష్ప్రభావం పైన అవగాహన కల్పించిన సిఐ కృష్ణమూర్తి.జూన్ 26 లోపు ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాములు నిర్వహించాలని ప్రిన్సిపాల్ బత్తిని ఆంజనేయులుకు తెలియజేశారు.ఆంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమాలలో క్విజ్,వ్యాసరచన,ఉపన్యాసాలు పోటీలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే దాడులు చేస్తారా..



**-మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్..**

**ఇల్లంతకుంట మార్చి 20 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు):**

మానకొండూర్ లో మాజీ శాసన సభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ కరీంనగర్,సిరిసిల్లా జిల్లాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవి రామకృష్ణ తోట ఆగయ్య మాజీ ప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో గురువారం పత్రికా మీడియా మిత్రుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న గుండారం లోని నా ఇంటి పై ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తన అనుచరులతో నాపై దాడి,ఇల్లు ముట్టడి కార్యక్రమం పెట్టుకున్నాడు.ఈ ప్రజపాలనలో ప్రశ్నిస్తే దాడులా చేస్తారా అని అన్నారు.నా పై ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన నేను నిరంతరం ప్రజల గొంతుకైనా మీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఉంటానని అన్నారు.నేను ప్రజల తరుపున ప్రశ్నిస్తే నీ కాంగ్రెస్ గుండాలతో నన్ను చంపించే కుట్ర చేస్తావా అని అన్నారు.మానకొండూర్ నియోజకవర్గ ప్రజలే వాళ్ళ తరుపున ప్రశ్నించే ప్రతినిధిగా నాకు అవకాశం కల్పించారని అన్నారు.మీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ ల మీద, అబద్ధపు 420హామీల మీద ప్రశ్నించిన నాయకుల మీద ప్రతీ పోలీసు స్టేషన్ లో కేసులు,వేధింపులు చేయడం చాలా బాదకరం అన్నారు.గత 15నెలల నుండి గన్నేరువరం డబుల్ రోడ్డు పనులు ఎందుకు పూర్తవ్వట్లేదని ,15నెలల నుండి ఏం అభివృద్ధి చేసినవు అని ప్రశ్నిస్తున్న అన్నారు.నిన్న అసెంబ్లీ లో మొత్తం అబద్దాలు చెప్పినవని మానకొండూర్ నియోజకవర్గం లో నేను అభివృద్ధి చేయలేదు అని చెప్తున్నావు కదా నేను చేసిన అభివృద్ధి ఆనవాళ్లు ఏ గ్రామానికి వెళ్లిన ఉంటాయని అన్నారు.నా హయాంలో అనంతగిరి అన్నపూర్ణ ప్రాజెక్ట్ ,మిడ్ మానేరు,రంగనాయక సాగర్,తోటపెల్లి ఆన్ లైన్ రిజర్వాయర్,25సబ్ స్టేషన్లు,డబల్ రోడ్లు, సీసీ రోడ్లు,డబల్ బెడ్రూమ్ లు,మహిళా సంఘ భవనాలు,అంబేద్కర్ సంఘ భవనాలు,బ్రిడీలు,అన్ని కుల సంఘ భవనాలు,రైతు వేదికలు,వైకుంట థామాలు నిర్మించడం జరిగిందని నీవు ఏ గ్రామానికి నేను చెప్పినవి అన్ని దర్శనమిస్తాయి అన్నారు.చివరికి నువ్వు ఉంటున్న ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కూడా మేం కట్టిందే అని గుర్తుంచుకోగలరని అన్నారు.మీరు ఈ పద్దతి ఇలాగే కొనసాగిస్తే ప్రజా క్షేత్రంలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.ఇల్లంతకుంట మండలం పెద్దలింగపూర్ కాల్వ పనుల కోసం 3.19కోట్ల తో బి.ఆర్.ఎస్ హయాంలోనే అంచనా వేసి సాంక్షన్ ఇవ్వడం జరిగింది.అక్కడ కొంత భూమి ఫారెస్ట్ ల్యాండ్ కింద ఉంటే దాన్ని తీసివేయడం జరిగిందని అన్నారు.ఇద్దరు రైతులకు ల్యాండ్ అక్విషన్ లో డబ్బులు ఆగిపోయినాయి అలాగే కొంతమంది రైతులకు చెట్ల కోసం డబ్బులు రావాల్సి ఉంటే అప్పటి ప్రభుత్వం దృష్టికి మంత్రి కేటీఆర్ వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు ఆగిపోయినాయని అన్నారు.అప్పటి మేము చేసిన పనులవల్లనే నేడు బతుకమ్మ చెరువులోకి నీళ్లు వచ్చి మత్తడి దూకుతుందని అన్నారు.అనంతరం మానకొండూర్ గ్రామంలో అంభేద్కర్ విగ్రహానికి పూల వేసి కవ్వంపల్లి సత్యనారయణ కి మంచి బుద్ధి ప్రసాదించాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ సిరిసిల్ల జిల్లాల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు మండలాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తినిచ్చే తెలంగాణా రాష్ట్ర బడ్జెట్ .రాష్ట్ర మార్కె ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 20 ( మన వార్తా ప్రతినిధి)**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్.పై కొత్వాల స్పందిస్తూ తెలంగాణా రాష్ట్రంలో గడ్డు ఆర్థిక పరిస్థితులు వున్నప్పటికీ, వాటిని అధికమించే విధంగా 3,04,965 కోట్ల ప్రణాళికతో బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. బడ్జెట్ మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, ఎస్సీ.ఎస్టి. బీసీ మైనార్టీలకు లబ్ది చేకూరేలా ప్రవేశపెట్టారని కొత్వాల అన్నారు. వ్యవసాయ రంగానికి, రైతు భరోసాకు, నీటిపారుదల శాఖలకు పెద్దపీట వేసి రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి వున్నా చిత్తశుద్ధిని తెలిపింది అని కొత్వాల తెలిపారు.

## ఢిల్లీ వేదికగా కదం తొక్కిన తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు ఉద్యమం



**వేములవాడ మార్చి 20 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలని కోరుతూ అఖిలపక్ష ఎంపీల మద్దతు కోరుతూ ఢిల్లీ వేదికగా సాగిన ఉద్యమానికి %ా%జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాగారం కొమురవ్వ, రుద్రంగి మండల అధ్యక్షులు మీసాల మల్లేష్ పటేల్, సోషల్ మీడియా వారియర్స్ గడ్డం నరేష్, సంబు ఇలేందర్ , వేములవాడ రూరల్ అధ్యక్షురాలు పండుగ గంగ, ఎల్లారెడ్డి పేట అధ్యక్షురాలు బాధ పోషవ్వ, అర్బన్ మండల అధ్యక్షురాలు మ్యాన సుమ, వీర్నాపల్లి అధ్యక్షురాలు బోడ లక్ష్మి, ఎల్లారెడ్డి పేట జనరల్ సెక్రటరీ ఆకుల లత తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## పోలీసులు బెదిరింపు తట్టుకోలేక ఇండ్ల శ్రీశైలం మందు తాగి ఆత్మహత్య యత్నం



**గజ్వేల్ మార్చు 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండల కేంద్రంలో ఒక ఇంట్లో ఎలాంటి అనుమతి లేకుండా చర్చి నడిపిస్తున్నారు చర్చి పాస్టర్ డేవిడ్ రాజ్ అలియాస్ చిలుముల సత్యనారాయణ ఆ చర్చి ప్రవారి గోడ ఇండ్ల శ్రీశైలం అనే వ్యక్తి ఇంటి గోడకు అనుకొని చర్చి ప్రవారి గోడ పెట్టడం చేత వీరిద్దరి మధ్య గొడవ జరిగింది . ఆ చర్చి ఫాదర్ చిలుముల సత్యనారాయణ డేవిడ్ రాజు చాలా ఇబ్బంది పెడుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి బెదిరించడం జరుగుతుంది. కుక్కునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస చాలాసార్లు ఫోన్ చేసి బెదిరించడం జరిగింది అలాగే ఈరోజు ఇద్దరు కానిస్టేబుల్ ఇచ్చి శ్రీశైలం ఇంటికి పంపించి శ్రీశైలను భేదించారు దానితో బాధితుడు మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకున్నాడు బాధితులని గజ్వేల్ జిల్లా హాస్పిటల్ చేర్పించి చికిత్స చేయిస్తున్నారు

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన సదస్సు..



**-హాజరైన ప్రభుత్వ విప్ జిల్లా కలెక్టర్.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని ఆలేరు మండలం మంతా పురి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కొరకు పైలెట్ విలేజ్ గా 47 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , లతో కలసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నమూనా చూపించడం జరిగింది. రెండు నెలలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మాణపు పనులు చేపట్టి ఇళ్లను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందించాలని అధికారులకు సూచించారు. మినిమం 400 స్క్వేర్ ఫీట్స్ , ఉండాలన్నారు. బేస్మెంట్ లెవల్ కి లక్ష రూపాయలు , పైకప్పుకు లక్ష రూపాయలు , స్లాబ్ కొరకు రెండు లక్షలు , ఇల్లు మొత్తం తయారైన తర్వాత లక్ష రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ డబ్బులు వారి వారి యొక్క ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. తదుపరి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల తో కలసి సహా పంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి , హౌసింగ్ అధికారి శ్రీరాములు , ఎమ్మార్వో ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 5లక్షల ఎల్ఓసి అందజేసిన మాజీ సర్పంచ్



**మార్చి 20 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి మండల పరిధిలోని కుర్మిద గ్రామానికి చెందిన నాగోజీఅనారోగ్యంతోబాధపడుతున్నాడు. ఈ విషయాన్ని ఆ గ్రామ మాజీ సర్పంచ్ లు దామోదర్ గౌడ్, శేఖర్ లు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి ప్రభుత్వం ద్వారా రూ. 5లక్షల రూపాయలు మంజూరు చేయించారు. గురువారం ఎల్.ఓ.సి.ని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ గ్రామ మాజీ సర్పంచ్ లతో కలిసి కుటుంబ సభ్యులకు అందజేశారు.లి

## ప్రభుత్వ పాఠశాలకు నీటిటాంక్ వితరణ



**జమ్మికుంట, మార్చి 20( మన వార్త ప్రతినిధి):**
విద్యార్థుల్లో విద్యావిలువలు పెంపొందించి, మంచి పౌరులుగా దేశానికి అందించడానికి వాసవి క్లబ్ కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, స్టడీ మెటీరియల్స్ అందించడం మొదలగు కార్యక్రమాలు చేపట్టడంలో వాసవి క్లబ్ ముందుంటుందని వాసవి క్లబ్ జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ అన్నారు. వాసవి క్లబ్ జాతీయ స్థాయిలో పలు కార్యక్రమాలు చేపడుతుందని వాసవి క్లబ్ గవర్నర్ శ్రీ ఇల్లందుల కిషోర్ కుమార్ తెలిపారు.జమ్మికుంట లోని కొత్తపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం స్వర్గీయ మద్ది రాజశేఖరం జ్ఞాపకార్థం వారి కుమారులు మద్ది రవికుమార్, మద్ది శివప్రసాద్ అందించిన నీటి ట్యాంక్ ను పాఠశాలకు అందించారు.జై హనుమాన్ బ్రిక్స్ అధిపతి పొనగంటి మధు నీటి టాంక్ కొరకు సిమెంట్ గద్దె నిర్మాణానికి సహాయం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు వాసవిక్లబ్ నిర్వాహకులకు, జై హనుమాన్ బ్రిక్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్, ప్రధాన కార్యదర్శి జి. వి సతీష్, కోశాధికారి రేణుకుంట రాజు, ఉపాధ్యాయులు వి.రాజేందర్, బి.ఐలయ్య, ఆర్.స్వామి, మర్రి అవినాష్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ పుట్టినరోజు వేడుకలు



**జమ్మికుంట, మార్చి 20( మన వార్త ప్రతినిధి):**
మాజీ మంత్రి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లెలో గుర్రం పరుశురాములు ఆద్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు హాజరై కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుర్రం పరుశు రాములు, కొలకాని రాజు మాట్లాడుతూ ఈటెల రాజేందర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవ చేయాలని,రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్టు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో గుర్రం పరుశురాములు, సట్ల సునీల్ గౌడ్, గౌస్, విజిగిరి రవిందర్, ఆవంచా వెంకటేష్, మేడిపల్లి మహేష్, కుమార్, రాసమల్ల కుమారస్వామి, కొలకాని అరవింద్, బుర్ర శ్రీనివాస్, గుర్రం కుమార్, రమేష్ ,గట్టు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస యోజన పథకం గడువు పొడగించాలి



**-అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు త్వరగా ఇవ్వాలి...**
**-కేసరి మధుకర్ రావు...**
**30 వార్డ్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు.**
**హుజురాబాద్, మార్చి 20( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 17న లాంఛనంగా రాజీవ్ యువ వికాస యోజన పథకంను కాంగ్రెస్ ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. ఈ పథకానికి అర్హులుగా రాష్ట్రంలోని బిసి, మైనార్టీ, ఈబిసి, అలాగే ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందని ఎస్సీ, ఎస్టీ, ఫార్వర్డ్ క్లాసుల వారికి రాజీవ్ యువ వికాస యోజన పథకానికి అర్హతలను నిర్దేశించింది. ఇందులో రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, స్టడీ సర్టిఫికెట్లను, ఒక ఫోటోను జతపరచాలని సూచించింది.కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ దఫా ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారి నూతన రేషన్ కార్డుల లిస్టును ఎంపిక చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఎంపిక అయిన వారి పేర్లను చదివారు. వీరికి త్వరలో కొత్త రేషన్ కార్డులు అందిస్తామని చెప్పారు. కానీ ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపిక అయిన వారి కొత్త రేషన్ కార్డులను ఇవ్వలేదు. ఆ తర్వాత మళ్లీ కొత్త రేషన్ కార్డుల ఎంపిక నిరంతర ప్రక్రియని ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం కోరింది. దానితో కొంత మంది రెండవ దఫా ప్రజా పాలనలో కొత్త రేషన్ కార్డు ల ను దరఖాస్తు చేసుకోని వారు తిరిగి మళ్లీ వారు ఆన్ లైన్ లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ వారికి ఇప్పటి వరకు ఎలాంటి కొత్త రేషన్ కార్డు ప్రభుత్వం ఇవ్వలేదు. దీంతో కొత్త రేషన్ కార్డుకు అర్హత కలిగిన వారు రాజీవ్ యువ వికాస యోజన పథకానికి వారు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. ఎందుకంటే వారికి రేషన్ కార్డు లేదు కాబట్టి వారికి త్వరగా కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి వారికి రాజీవ్ యువజన వికాస యోజన పథకానికి అర్హులైనట్లు చేయాలని, తెలంగాణలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, అలాగే జిల్లా, రెవెన్యూ డివిజనల్, మండల రెవెన్యూ, అలాగే మున్సిపల్ పరిధిలోని కమిషనర్లను హుజురాబాద్ 30వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు సంబంధిత అధికారులను కోరారు.

## ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



**జమ్మికుంట, మార్చి 20 ( మన వార్త ప్రతినిధి):**
మాజీ మంత్రి,మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా ఈటల అభిమాని వనునూటి శివనగరాజు ఆద్వర్యంలో జమ్మికుంట లో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈటల అభిమానులతోపాటు 20 మంది రక్తదానం చేశారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని మరిన్ని పదవులు అధిరోహించాలని, మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈటల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గంధమల్ల రిజర్వాయర్ భూ సేకరణ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



**ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య.**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**
గంధ మల్ల రిజర్వాయర్ కొరకు భూ సేకరణ మరియు నిర్మాణానికి సంబంధించి పనులు వేగవంతంగా తగిన కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. గురువారం రోజు ఆలేరులో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆలేరు విప్ బీర్ల అయిలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంత రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ గంధ మల్ల రిజర్వాయర్ వల్ల అతి తక్కువ భూసే కరణ , మరియు ఎలాంటి ముంపు గ్రామాలు లేకుండా 1.41 టీఎంసీ ప్రతిపాదనతో ప్రభుత్వం నిర్ణయించడంతో తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ మరియు రెవెన్యూ సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఆలేరు నియోజక వర్గంలోని సుమారు 100 కి పైగా గోదావరి జనాలతో చెరువులు నింపడానికి కృషిచేసిన ఇరిగేషన్ అధికారులను ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అభినందించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి , ఎస్సీ ఇ ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్ , ఈ ఈ లు , ఎ ఈ లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు



**వాజేడు మార్చి 20 మనవార్త**
ములుగు జిల్లా వాజేడు మండలంలో ఏజెన్సీ చట్టాలను,పిసా చట్టాలను ఉల్లంగించి ఏదేచ్చగా గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నారు.వాజేడు మండలంలోని నాగారం గ్రామపంచాయతీలో,చింతురు గ్రామపంచాయతీలలో అక్రమంగా మైనింగ్ పర్మిషన్ లేకుండా పలు ప్రదేశలలో నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా పగలు,రాత్రి టిప్పర్లలో గ్రావెల్ తోలుతున్నారు.నాగారం గ్రామపంచాయతీలో గత వందల సంవత్సరాలనుండి ప్రజలు పూసురు గ్రామం నుండి వాజేడు మండల కేంద్రంనికి గిరిజన ప్రజలు రాకపోకలకు నడుస్తున్న రహదారిపై గ్రావెల్ తొలకలు జరిపరని,నడక దారిలో గ్రావెల్ తీయడంతో గిరిజనులు నడక రహదారిపై రాకపోకలు జరుపకుండా చిన్న చెరువుల తలపించేలా గుంతలు తీసారని,వాజేడు మండలంలో గత 45 రోజులుగా అక్రమంగా పర్మిషన్ లేకుండా అక్రమంగా గ్రావెల్ తరలిస్తూ ప్రభుత్వ ఆదాయనికి గండికోడుతూన్నరాని ఏజెన్సీ ప్రజలు,గిరిజనులు మండల కేంద్రంలో చర్చించుకుంటున్నారు.వాజేడు మండలంలో అక్రమంగా పర్మిషన్ లేకుండా తరలిస్తున్న గ్రావెల్ ను మైనింగ్ అధికారులు,రెవిన్యూ అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకొని గ్రావెల్ తొలకలను నిలుపుదల చేయాలనీ మండలలోని ప్రజలు,గిరిజనులు అధికారులను కోరుతున్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి..



**జమ్మికుంట, మార్చి 20( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు .తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సహకార కార్పొరేషన్ లిమిటెడ్ హైద్రాబాద్ మేనిఫెస్టో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అసెంబ్లీ ఎన్నికలు 2023 సంవత్సరం పేజీ నెంబర్ 16 బి సి డెకరేషన్ లో చేతి వృత్తులకు క్రమసంఖ్య నంబరు 13 లో బీసీ కార్పొరేషన్ లో ఫెడరేషన్ కింద నమోదైన ప్రతిసొసైటీలకు ఎన్నికలు నిర్వాణ మరియు రూపాయలు 10 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన నైవేద్యంలో మా యొక్క తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సహకార సోసైటిలకు కార్పొరేషన్ లిమిటెడ్ అనుబంధంగా సొసైటీలకు సంఘాల కుబడ్జెట్ కేటాయించాలని, ఈ సంవత్సరం ఆన్ లైన్ ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని కోరారు. 1964 చట్ట ప్రకారం 11 మంది నుండి 15మంది సభ్యులు వరకు కలిసి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఉన్నసంఘాలకు విశ్వ బ్రాహ్మణ సహకార సంఘాలకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.మంత్రి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు మరియు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తొవిటి సదానంద చారి, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి మరియు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసుల కిరణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రామగిరి లింగయ్య, సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మాదవశాత్తు డ్యాంలో పడి విద్యార్థి మృతి..



**జమ్మికుంట, మార్చి 20( మన వార్త ప్రతినిధి):**
ప్రమాదవశాత్తు శ్రీశైలం డ్యాంలో పడి విద్యార్థి మృతి చెందిన సంఘటన జమ్మికుంట లో చోటుచేసుకుంది. వివరాలోకి వెళ్తే జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం కు చెందిన సాగర్ల సుధాకర్ లక్ష్మి దంపతుల కుమారుడు సాగార్ల సాయి తేజ (19) హైదారాబాద్ లోని ఓ కళాశాలలో పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. తన పుట్టినరోజు సందర్భంగా స్నేహితులతో కలిసి శ్రీశైలం లోని మల్లికార్జున స్వామి దర్శనానికి వెళ్ళారు.స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి డ్యాంలో పడి మృతి చెందినట్లు మృతిని కుటుంబ సభ్యులు తెలిపారు. ఒక్క కొడుకు చదువుకోని ప్రయోజకుడై ఉన్నత స్థితిలో ఉండాలి కలలు కన్న తల్లి దండ్రుల కలలు కన్నీళ్ళుగా మిగిలాయని మృతుని కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు. మృతుని తండ్రి సుధాకర్ ఒక ప్రక్క వ్యవసాయం చేస్తూ మరోప్రక్క ఎఫ్ సి ఐ లో కర్మికునిగా పనిచేస్తూ చదివిస్తున్నాడు.సాయి తేజ మరణంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మాదవశాత్తు డ్యాంలో పడి విద్యార్థి మృతి..

## రైతాంగాన్ని నట్టేట ముంచారు..



**-అన్నదాత కు అండగా నిలవాలని వినతి..**
**కొడిమ్యాల,మార్చి20(మనవార్త)**ఈ నెల 24న తలపెట్టిన రైతన్నల చలో అసెంబ్లీ' ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా రైతు ఐక్య వేదిక అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు ఐక్యవేదిక నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు భంద్దెల మల్లయ్య, నేరెళ్ల భూమరెడ్డి, ఏలేటి నరసింహారెడ్డి పిలుపునిచ్చారు.గురువారం కొడిమ్యాల మండల కేంద్రం లోని అంగడి బజార్లో రైతులతో మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అంటూ మాటలు చెబుతూ అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా,రైతాంగం ఎదుర్కొంటున్న పసుపు కు మద్దతు ధర,వందశాతం రుణమాఫీ అమలు,రైతు భరోసా అమలు లాంటి రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికై పార్టీలకతీతంగా రైతులు చలో అసెంబ్లీ ముట్టడి పాల్గొన్నాలని పిలుపునిచ్చారు.అసెంబ్లీ ముట్టడికి సిద్ధమవుతున్న అన్నదాత... రుణమాఫీ అమలుకాని రైతులు పోరుబాట పట్టారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్తో ఈనెల 24న చలో అసెంబ్లీ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు.రుణమాఫీ అమలుకాని రైతులు పోరుబాట పట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీపై రైతులకు ఇచ్చిన మాట తప్పిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో రుణమాఫీపై నిర్ణయం తీసుకొనేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు రైతులంతా తరలిరావాలని కోరారు. తమ పోరాటానికి అన్ని కుల,రైతు సంఘాలు మద్దతు తెలపాలని కోరారు. రుణమాఫీ కాలేదనే బాధ తో రైతులు చనిపోతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో ఆయా రైతులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక జిల్లా నాయకులు నేరెళ్ల భూమరెడ్డి, మల్లయ్య, మండల రైతు ఐక్యవేదిక నాయకు,లు ఏలేటి నరసింహారెడ్డి, చల్ల శ్రీనివాసరెడ్డి, సాగర్ రావు ,ప్రమోదరావు అక్కన పెల్లి నరేష్, రాచకొండ చందు, సందిరెడ్డి రామిరెడ్డి ,కొట్టాల ముత్యంరెడ్డి, వడ్లకొండ బుచ్చి రాములు, రమేష్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.